క్లుప్తంగా

పాడికి ఆధారం పచ్చిమేపే



అవగాహన కల్పిస్తున్న ఏడీ శ్రీనివాసులు

బత్తలపల్లి: పాడికి ఆధారం పచ్చిమేపేనని బత్తలపల్లి ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక రైతు భరోసా కేంద్రం పరిధిలో పాడి రైతులకు పశుగ్రాస సాగు, రకాలు, గడ్డి కత్తిరించు యంత్రాల గురించి అవగాహన కల్పించారు. మేలు జాతి పశుగ్రాసాలైన సూపర్‌నేపియర్, రెడినేపియర్ సాగుతో సంవత్సరం పొడవునా పచ్చిమేపు లభిస్తుందన్నారు. పచ్చిమేపుతోనే పాడి లాభసాటిగా ఉంటుందన్నారు. గడ్డి కత్తిరించు యంత్రాల సాయంతో గడ్డిని ముక్కలుగా కత్తిరించి మేపితే గ్రాసం వృథా కాదని సూచించారు. సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు త్వరలో పశువైద్యశాలకు సరఫరా అవుతాయన్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంబులెన్స్ డాక్టర్ దివ్య, సిబ్బంది సాల్మన్‌రాజు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల మహా సభ విజయవంతం చేయండి

కదిరి టౌన్: ఈనెల 23న విజయవాడలో జరిగే డీలర్ల మహా సభను విజయవంతం చేయాలని డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎన్‌జీఓ హోమ్ కార్యాలయంలో కదిరి డీలర్ల సమావేశం బుధవారం నిర్వహించారు. కదిరి మండల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా రమణారెడ్డి, అధ్యక్షుడిగా మూర్తిపల్లి కె. శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడుగా బ్రహ్మణపల్లి బాబ్జాన్, కోశాధికారిగా దామసాని ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా నంగి లక్ష్మిరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా జిలాన్, కొమ్ము సంతన్‌ను ఎన్నుకున్నారు. తనకల్లు మండల అధ్యక్షుడిగా ఆదినారాయణరెడ్డి, నల్లచెరువు మండల అధ్యక్షుడిగా రామ్మోహన్‌రెడ్డి, తలుపుల మండల అధ్యక్షుడిగా హనుమంత రెడ్డిని ఎన్నుకున్నారు. వారిని పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల పనితీరు బాగుంది

బత్తలపల్లి: రైతు భరోసా కేంద్రాల పనితీరు బాగుందని విజిలెన్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరి, విజిలెన్స్ అగ్రికల్చర్ ఆఫీసర్ వాసుప్రకాష్ కితాబునిచ్చారు. బుధవారం మండలంలోని పోట్లమర్రి, తంబాపురం రైతు భరోసా కేంద్రాలను వారు తనిఖీ చేశారు. రైతులకు సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలు, రసాయన ఎరువులు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతులతో సమావేశమయ్యారు. అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఓ ఓబిరెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు ముత్యాలప్ప, సునీత తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

నల్లచెరువు: వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆ సామాజిక వర్గం నాయకులు కోరారు. మండల కేంద్రంలోని దామోదర్ మిషన్‌లో బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీటీసీ రమణ మాట్లాడుతూ త్వరలో నల్లచెరువులో వడ్డెర్ల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు డాక్టర్ బత్తల హరిప్రసాద్, డాక్టర్ బత్తల వెంకట రమణను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. హరిప్రసాద్ కుటుంబం నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని కొనియాడారు. పలువురు వడ్డెర్ల నాయకులున్నారు.

రూ.10.42 కోట్లతో అభివృద్ధి పనులు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- 40 వార్డుల్లో ఒకేసారి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి
- రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ప్రకటన

ధర్మవరం: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డులలో రూ.10.42 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి భూమిపూజ చేశారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నుంచి బైక్‌లపై ర్యాలీగా వెళ్తూ 1వ వార్డు నుంచి 40 వార్డులలో తిరుగుతూ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో టీడీపీ పాలకవర్గం మున్సిపాలిటీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలో 60 కిలోమీటర్ల పొడవునా డ్రైన్‌లు, 18 కిలోమీటర్ల వరకూ రహదారులను నిర్మించామన్నారు. సీసీరోడ్లు, డ్రైన్‌ల నిర్మాణానికి రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం రూ.10.42 కోట్లతో సీసీరోడ్లు, డ్రైన్‌లను నిర్మిస్తున్నామన్నారు. మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ప్రకటించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టణానికి తాగునీటి ఎద్దడి తీర్చడంతో పాటు వేల సంఖ్యలో పేదలకు ఇళ్ల పంపిణీ చేశామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ బండి శేషన్న,డీఈ వన్నూర్‌స్వామి, కౌన్సిలర్లు, కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ తదితరులున్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని శికివారిపల్లి, బాపనకుంట, ఆర్. రామాపురం, నీరాలవంక తండాల్లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి నవరత్న పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి చేకూరిన లబ్ధిని తెలియబర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా మీ బిడ్డ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి ఆయా గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, అంజినాయక్, రెడ్డిపల్లి సర్పంచ్ ప్రసాద్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు ఏ.గంగిరెడ్డి, సహకార సంఘం మాజీ అధ్యక్షులు రాజారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సేవాదళ్ మండల అధ్యక్షులు యర్ర సూరి, నాయకులు చిన్నరెడ్డి, చెన్నారెడ్డి, రవీంద్రారెడ్డి, చంద్రానాయక్, శ్రీరాములనాయక్, లక్ష్మానాయక్, రాజేంద్రనాయక్, రంగానాయక్, సల్లప్ప నాయక్, ఆనంద్‌నాయక్, భగినేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీల ఎంపిక



బుగ్గపల్లి సుభాష్



మురళీధర్‌రెడ్డి



పూర్ణ



సురేందర్‌రెడ్డి



గోవిందు

పుట్టపర్తి: పార్టీ మరింత బలోపేతం కోసం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నియోకవర్గం వ్యాప్తంగా ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు పుట్టపర్తి రూరల్ మండలానికి సంబంధించి బుధవారం పార్టీ కార్యాలయం కమిటీల జాబితాను విడుదల చేసింది. మండల గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షుడిగా బుగ్గపల్లికి చెందిన సుభాష్, మండల ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడిగా సుబ్బరాయనిపల్లికి చెందిన మరళీధర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ విభాగం మండల అధ్యక్షుడిగా బత్తలపల్లికి చెందిన పూర్ణ, పంచాయతీ రాజ్ విభాగం మండల అధ్యక్షుడిగా చెందిన జగరాజుపల్లికి సురేందర్‌రెడ్డి, సేవాదళ్ విభాగం మండల అధ్యక్షుడిగా గోవిందు నియమితులయ్యారు. వీరితో పాటు ప్రతి కమిటీలో ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మొత్తం 20 నుంచి 28 మంది ఉంటారు.

వలంటీర్లకు పవన్ క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం కుమ్మరవాండ్లపల్లిలోని వారి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తక్కువ జీతంలో సేవాభావంతో పనిచేస్తూ కరోనా సమయంలో బంధువులు సైతం దగ్గరకు వచ్చేందుకు భయపడే పరిస్థితిల్లో వలంటీర్లు ప్రజలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వారు ఉమెన్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నారని మాట్లాడడం దారుణమన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణాధ్యక్షుడు కేఎస్ బాహుద్దీన్, లీగల్‌సెల్ నాయకులు లింగాల లోకేశ్వరరెడ్డి, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, ఏసురత్నం తదితరులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండించారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు



తనకల్లులో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి

తనకల్లు: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తనకల్లులోని ఇందిరానగర్, సుధా టాకీస్ రోడ్డు, కుమ్మరవీధి, బ్యాంక్ బజార్, చాకలివీధులలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ప్రభుత్వం నుంచి ఎంత లబ్ధి పొందింది వివరించారు. బుక్‌లెట్‌లను అందజేశారు. ఇంకా పరిష్కారానికి నోచుకోని సమస్యలు ఉంటే చెప్పాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరం పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరానగర్, సుధా టాకీస్ వీధులలో మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలవలకు సంబంధించిన ఎస్టిమేషన్లను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అర్హత ఉన్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అరుణ, సర్పంచులు సరస్వతీ, నాగేంద్ర, కృష్ణారెడ్డి, నాగరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, వక్ఫ్‌బోర్డు సభ్యుడు తబ్రేజ్, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, కో- ఆప్షన్ రహంతుల్లా, నాయకులు శ్రీనివాసులనాయుడు, గణేష్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, వెంకటరెడ్డి, సమరసింహారెడ్డి, బాల్‌రెడ్డి, బాబాఫక్రుద్దీన్, నిజాం, సిద్దారెడ్డి, నీలకంఠారెడ్డి, అబ్దుల్, హేమశేఖర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పుట్టపర్తి టౌన్: జిల్లా వ్యాప్తంగా ఆరు డిపోల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని కోరారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డికి ఫోన్ చేసి సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షబ్బీర్, జోనల్ జాయింట్ సెక్రటరీ శ్రీరాంనాయక్, రీజనల్ కార్యదర్శులు రాజారెడ్డి, రవితేజ, విజయలక్ష్మి, తిరుపతమ్మ, చంద్రాయుడు, నాయకులు శ్రీనివాసులు, రమణప్ప, చెన్నప్ప, రమణ, ప్రేమ్‌కుమార్, నారాయణ, లక్ష్మీనారాయణ, శివశంకర్, మధుసూధన్, ముద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

దళారులు దూరం



బత్తలపల్లిలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కదిరి అర్బన్: తమ ప్రభుత్వం దళారీ వ్యవస్థను దూరం చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముత్యాలచెరువు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలనలో దళారీ వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. నేడు ఆ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకు వలంటీర్లు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇంకా మిగిలిపోయిన అర్హులు ఎవరైనా ఉంటే వారికి ఇక్కడికిక్కడే సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పలువురికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నటరాజ్, కౌన్సిలర్ కృపాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శుభలేఖ విశ్వనాథ్, మండల కన్వీనర్ ప్రకాష్, పరికి సాదిక్, శ్రీనివాసులు నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని నిజాంవలి కాలనీలోని బేరిపల్లి క్వార్టర్స్, నానాదర్గా సచివాలయంలో బుధవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ హరిణి,వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్‌బాషా, వాల్మీకి పాఠశాల అధినేత అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

బత్తలపల్లి: 'జగనన్న సురక్ష'తో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ అన్నారు. మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయ ఆవరణంలో బుధవారం జగనన్న సురక్ష గ్రామసభను సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఈఓఆర్డీ దివాకర్, సీఎస్‌డీటీ శారద, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు వెంకటరంగారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో 935 ధ్రువపత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, రాజవీరారెడ్డి, కుళ్లాయిరెడ్డి, లింగమయ్య, ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అర్హులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ

తనకల్లు: గేమేనాయక్ తండా గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా బుధవారం అర్హులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి సూర్యనారాయణ మాట్లాడారు. 600 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పూల నరసింహులు, తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, డీటీ మధునాయక్, ఎంపీటీసీ జయప్రద తదితరులున్నారు.

ఉచితంగా 11 సేవలు

ధర్మవరం రూరల్: జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలను అందించడం జరుగుతోందని మండల ప్రత్యేకాధికారి చాంద్‌బాషా అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏలుకుంట్ల, నేలకోట సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు 11 రకాలకు సంబంధించిన ధృవ పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ సౌజన్య కుమారి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

నల్లమాడ: యాజమాన్య పద్ధతులతో వేరుశనగ పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని కదిరి సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎద్దులవాండ్లపల్లి తండా వద్ద బుధవారం ఆయన వేరుశనగ పంటను పరిశీలించారు. ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటిలో కలిపి చెట్టు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలని సూచించారు. లద్దె పురుగు నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి సాయంత్రం పిచికారీ చేయాలన్నారు. ఏఓ సుమతి మాట్లాడుతూ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే 10 కిలోల తవుడు, కిలో బెల్లం, 500 మిల్లీ లీటర్ల క్వినాల్‌ఫాస్‌తో కలిపి విషపు ఎరను రెండు రోజులు మాగపెట్టి చేనులో చల్లాలన్నారు.

రజకులకు ప్రాధాన్యత కల్పించాలి

ధర్మవరం అర్బన్: రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య తెలిపారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21న అనంతపురంలో జరిగే రజక రాష్ట్ర మహాసభకు మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, అఖిలభారత మత్స్య కార్మిక సమైఖ్య నాయకులు సత్యనారాయణమూర్తి, చేతివృత్తిదారుల సమైఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంజనేయులు తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగప్ప, బద్దలాపురం నరసింహులు, సీపీఐ కార్యదర్శి మధు, రజక సంఘం నాయకులు ముత్యాలమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆత్మీయ సమావేశానికి తరలిరండి

బత్తలపల్లి: జిల్లాలో నిర్వహించనున్న వాల్మీకి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశానికి తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు బోయ సాంబశివ పిలుపునిచ్చారు. బుధవారం బత్తలపల్లిలో ఆయన వాల్మీకి సంఘం నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్టీ పునరుద్ధరణ అంశం, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చిస్తామన్నారు. రాష్ట్ర ప్రొఫెషనల్ కార్యదర్శి గొల్లపల్లి మోహన్, నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, యూత్ నాయకులు యుగంధర్, సురేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తనకల్లు: మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రజాక్ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకుడు పాలెం సుధాకర్ మృతుని కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆ మొత్తాన్ని బుధవారం జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు తబ్రేజ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రామ్‌దేశాయ్, వైఎస్సార్ సీపీ మైనార్టీ మండల కన్వీనర్ బాబాఫక్రుద్దీన్ చేతుల మీదుగా అందజేయించారు. వైఎస్సార్ సీపీ నాయకులు అబ్దుల్ రసూల్, ఇటుక వెంకటరమణ, రెడ్డిపీరా, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.